మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :291 ఎడిటర్: గొడిశాల సోమయ్య శనివారం 22-03-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## తెలంగాణ అప్పులపై సీఎం రేవంత్ ప్రకటన



ప్రస్తుతం తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఏంటి? రాష్ట్రానికి ఉన్న అప్పులెన్ని? కట్టాల్సిన వడ్డీ ఎంత? రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఎంత? ఆ ఆదాయం ఎటుపోతుంది? ఈ ప్రశ్నల చుట్టూ తెలంగాణ రాజకీయం ఎప్పుడూ హీటెక్కుతూనే ఉంటుంది. అయితే తెలంగాణ అప్పులపై రేవంత్ రెడ్డి కొత్త ట్విస్ట్ ఇచ్చారు. ఇటు పాలనపై వస్తున్న విమర్శలకు చెక్ పెట్టారు.తెలంగాణ రాజకీయాల్లో అప్పులపై ఎప్పటికప్పుడు అధికార విపక్షాల మధ్య పొలిటికల్ నడుస్తూనే ఉంటుంది. బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల కాలంలో చేసిన అప్పులపై, ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించి కేసీఆర్.. అప్పులపాలు చేశారని పదే పదే విమర్శించే సీఎం రేవంత్ రెడ్డి సైతం తన పాలనలో అప్పులు చేయక తప్పని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆర్థిక అవసరాలను చక్కబెట్టడంతో పాటు ఆర్థిక స్థిరీకరణ కోసమే అప్పులు చేస్తున్నామని%ౌ% అయితే అడ్డగోలు అప్పులు, హద్దులేని వడ్డీలతో ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని.. ఇప్పుడు ఎక్కడ అప్పు పుట్టడం లేదన్నారు రేవంత్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చేందుకూ రూపాయి లేదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ అమలు కాలేదని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ విమర్శలకు కౌంటర్ ఇచ్చారు రేవంత్ రెడ్డి. వెసులుబాటు ఇవ్వండి.. అన్నీ సెట్ చేస్తామన్నారు. 11% వడ్డీలను 4,5 శాతానికి తగ్గిస్తున్నామని తెలిపారు. మొత్తంగా అప్పులు, హామీల అమలుపై జరుగుతున్న రాజకీయ విమర్శలకు రేవంత్ చెక్ పెట్టారు.

## తెలుగు రాష్ట్రాల సీఎంలు ఫైర్..



ప్రజా ప్రతినిధులంటే ప్రజా సేవకులు.. వారుకూడా ఒకవిధంగా ప్రభుత్వ ఉద్యోగులే.. ప్రజలు కట్టే పన్నుల నుంచి ప్రతి నెలా జీత భత్యాలు తీసుకునే వారు ఎన్నుకున్న ప్రజల కోసం అసెంబ్లీ సమావేశాలకి రాకపోతే ఎలా? అనే ప్రశ్న అసెంబ్లీలో లేవనెత్తారు సీఎం చంద్రబాబు, స్పీకర్ అయ్యన్న పాత్రుడు. వైసీపీ సభ్యులు కొంత మంది శాసన సభకు హాజరైనట్లుగా రిజిస్టర్‌లో సంతకాలు చేశారని వారెవరూ తనకు సభలో కనిపించలేదన్నారు చంద్రబాబు. గవర్నర్ ప్రసంగం తర్వాత వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు హాజరు కాకుండా, కేవలం రిజిస్టర్‌లో సంతకాలు చేయడంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సీరియస్ అయ్యారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేయడం ఎందుకని.. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు ధైర్యంగా సభకు రాలేరా అని అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు.ఇటు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఇదే పాయింట్ లేవనెత్తారు. అసెంబ్లీకి రాకుండా కేసీఆర్ 57లక్షల జీతం తీసుకున్నారని..ప్రజల సొమ్ము జీతంగా పొందుతున్న కేసీఆర్ అసెంబ్లీకి సమావేశాలకు వచ్చి తెలంగాణ అభివృద్ధికి సలహాలు ఇవ్వకుండా హౌస్‌లో ఉండిపోవడం సమంజసమా అని రేవంత్ ప్రశ్నించారు. అసెంబ్లీ అటెండెన్స్ అంశంలో ఇటు జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టార్గెట్ అయిన నేపథ్యంలో భవిష్యత్‌లోనైనా వీరి తీరు మారుతుందో లేదో చూడాలి.


## కేటీఆర్ కీలక ప్రకటన..



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూట్ మార్చారు. ఇక మీదట ప్రజల్లోనే ఉండాలని డిసైడ్ అయ్యారు. ఇందుకు రెండు కారణాలు చెబుతున్నారు గులాబీ నేతలు. పార్టీని బలోపేతం చేయడం, కార్యకర్తలను స్థానికసంస్థల ఎన్నికలకు సిద్ధం చేయడం మొదటి కారణమైతే.. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో అరెస్ట్ తప్పదన్న కాంగ్రెస్ పార్టీపై ప్రత్యక్ష పోరాటానికి దిగడం రెండో కారణంగా చెబుతున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు దర్యాప్తులో వేగం పెరుగుతుందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. దీంతో పోలీసులు నోటీసులిచ్చినా, అరెస్ట్ చేసినా ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడే చేయాల్సి వస్తుందని బీఆర్ఎస్ భావిస్తుంది. ఇప్పటికే తాను అరెస్ట్‌కు భయపడనని.. దమ్ముంటే అరెస్ట్ చేసుకోండంటూ పలుమార్లు ప్రకటించారు కేటీఆర్.కేటీఆర్

2లో

## రేషన్ కార్డు దారులకు శుభవార్త..




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు దారులకు ప్రభుత్వం పండగలాంటి వార్త చెప్పింది. ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం సన్నబియ్యం పంపిణీ ప్రారంభిస్తారు. మటంపల్లి ఆలయంలో పంచాంగ శ్రావణ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాగా రాష్ట్రంలోని అన్ని రేషన్ షాపుల్లో ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీని చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని మటంపల్లిలోనే సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఇందుకోసం స్థల ఎంపికకు చర్యలు తీసుకున్నామని, అన్ని వివరాలను త్వరలోనే అధికారికంగా

2లో




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శుక్రవారం) అసెంబ్లీలో మాజీమంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మారావు కలిశారు. అలాగే మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబ సమేతంగా సీఎం రేవంత్‌ను కలిశారు. మెడికల్ కళాశాల సీట్ల పెంపు కోసం సీఎంను కలిసినట్లు మర్రి రాజశేఖరరెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై హరీష్‌రావు చర్చించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో హరీష్‌రావు మాట్లాడారు. సీతాఫల్‌మండి జూనియర్, డిగ్రీ కళాశాల విషయంలో పద్మారావుతో కలసి సీఎం రేవంత్‌ను కలిశానని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ సీతాఫల్‌మండి కళాశాలకు రూ. 32కోట్లు కేటాయించారని గుర్తుచేశారు. కేసీఆర్ కేటాయించిన పనులను రేవంత్ ప్రభుత్వం అర్ధాంతరంగా ఆపేసిందని హరీష్‌రావు చెప్పారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీల 'బడే భాయ్.. చోటే భాయ్ బంధం' అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి బయటపెట్టారని అన్నారు. కేంద్రం తెలంగాణకు నిధులు ఇవ్వకపోయినా.. తన ప్రసంగంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పల్లెత్తు మాట అనలేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీకి తాము సమాన దూరంగా ఉంటామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీది తెలంగాణ ప్రజల పక్షమని తెలిపారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి కాంగ్రెస్ కంటే.. సభలో బీఆర్ఎస్‌ను ఎక్కువ టార్గెట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డిపై తాను మాట్లాడినంత గట్టిగా ఎవరూ మాట్లాడలేదని చెప్పారు. తాను రేవంత్ బట్టలు విప్పితే.. మహేశ్వరరెడ్డి రేవంత్‌ను కవర్ చేశారని అన్నారు. కాంగ్రెస్ పిలిస్తే పోవటం లేదని డీఎంకే నేతల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెన్నైవెళ్తున్నారని తెలిపారు.దక్షిణాదికి జరుగుతున్న అన్యాయంపై మెదట మాట్లాడిందే బీఆర్ఎస్ అని గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ పార్టీకి ఓ స్టాండ్ లేదు... క్లారిటీ లేదని హరీష్‌రావు విమర్శించారు.

## లండన్ పర్యటనలో చిరు.. వారిపై ఫైర్



హైదరాబాద్, మార్చి 21: మెగాస్టార్ చిరంజీవి తాజాగా లండన్‌లోని యూకే పార్లమెంట్‌లో బ్రిటిష్ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మకమైన లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. అయితే ఆయన లండన్ టూర్‌ను తమకు అనుకూలంగా మార్చుకొనేందుకు ప్రయత్నించారు. ఆ క్రమంలో మెగాస్టార్ ఫ్యాన్ మీట్ పేరుతో నగదు వసూల్ చేశారు. ఈ వ్యవహారం మెగాస్టార్ చిరంజీవి దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో తన ఎక్స్ ఖాతా వేదికగా చిరంజీవి స్పందించారు 'ప్రియమైన అభిమానులారా..! యూకేలో నన్ను కలిసేందుకు మీరు చూపిన ప్రేమ, అభిమానం నా హృదయాన్ని తాకింది. ఈ క్రమంలో ఫ్యాన్ మీటింగ్ పేరుతో కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారన్న విషయం నా దృష్టికి వచ్చింది. ఇలాంటి అనుచిత ప్రవర్తనను నేను అస్సలు

2లో

## హిస్టారికల్ మూమెంట్..



పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న భారత్.. ఆ మార్క్‌ను సాధించింది. ఒక బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తితో కొత్త చరిత్ర సృష్టించింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో అధికారిక అకౌంట్‌లో ఓ పోస్ట్ పెట్టారు. "హిస్టారికల్ మూమెంట్. భారతదేశం

2లో

# కేటీఆర్ కీలక ప్రకటన..

ముఖ్యంగా పార్టీ పునర్ నిర్మాణంపై దృష్టిసారించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులకు భయపడి చాలామంది నేతలు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. . జిల్లా పర్యటనలతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపాలని కేటీఆర్ భావిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు లక్షలాది మందిని తరలించాలని ప్లాన్ చేశారు కేసీఆర్. అధికారంలో ఉంటే జనసమీకరణ సులభమే కానీ ప్రతిపక్షంలో ఉండటం వల్ల కొంత కష్టపడాల్సి వస్తుందంటున్నారు గులాబీ నేతలు. అందుకే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నేతలు, కార్యకర్తలకు దగ్గరవుతున్నారు కేటీఆర్. కష్టపడ్డవారికే భవిష్యత్‌లో అవకాశాలుంటాయని భరోసా ఇస్తున్నారు. కేసులను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడ్డ వారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. ఇప్పటికే దాదాపు 25 నియోజకవర్గాలకు పార్టీ ఇంచార్జ్‌లు లేరు. త్వరలో జిల్లా కమిటీలు, మండల కమిటీల్లో కమిటెడ్ క్యాడర్‌కే పదవులు ఇస్తామన్నారు. ఏడాది పాటు సిల్వర్ జూబ్లీ వేడుకలు జరపాలని నిర్ణయించారు గులాబీ బాస్. సంవత్సరమంతా సంబరాలు జరపాలంటే కార్యకర్తలకు మరింత బూస్టప్ అవసరమని బీఆర్ఎస్ భావించింది. అందుకే కేటీఆర్‌ను రంగంలోకి దింపింది. కేటీఆర్ సూర్యాపేట పర్యటనతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పార్టీకి కొత్త ఊపు వచ్చింది. కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్న విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు కేటీఆర్. ప్రజలు అధికారం కట్టబెట్టినా.. ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బీఆర్ఎస్ సక్సెస్ అయిందన్నారు కేటీఆర్. రాబోయే కాలమంతా బీఆర్ఎస్‌దేనంటూ క్యాడర్‌కు భరోసా ఇచ్చారు. ఈనెల 23న కరీంనగర్‌లోనూ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు కేటీఆర్. క్యాడర్ ఫస్ట్ నినాదంతో బీఆర్ఎస్ దూసుకెళ్తుందంటున్నారు గులాబీ నేతలు.

# రేషన్ కార్డు దారులకు శుభవార్త..

ప్రకటిస్తామని చెప్పారు.

రాష్ట్రంలోని పేద, దిగువ మధ్య తరగతి వర్గాల కోసం చారిత్రక నిర్ణయం తీసుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలో ఆహార భద్రత కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. కుటుంబంలో ఎంత మంది ఉంటే ఒకొక్కరికీ 6 కిలోల చొప్పున అందజేస్తారు. అయితే, ప్రస్తుతం పంపిణీ చేస్తున్న దొడ్డు బియ్యం తినడానికి అనువుగా ఉండడం లేదు. రేషన్‌కార్డుదారుల్లో దాదాపు 85 శాతం మంది ఆ బియ్యాన్ని కిలోకు రూ.10 చొప్పున బహిరంగ మార్కెట్‌లో అమ్ముకుని, సన్న బియ్యం కొనుక్కుంటున్నారు. ఆ బియ్యాన్ని మరింతగా పాలిష్ చేసి, సన్న బియ్యంగా మార్చడం ద్వారా దళారులు భారీగా లాభపడుతున్నారు. దీంతో రేషన్‌కార్డుదారులకు దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం ఇస్తే.. నూటికి నూరు శాతం మంది తినడానికి వినియోగించుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది. అది కూడా ఉచితంగా ఇస్తే పేదలకు ఉపయోగకరంగా ఉండడంతోపాటు సర్కార్‌కు మంచి పేరు వస్తుందన్న ఆలోచన చేసింది. ఈ నిర్ణయంతో బహిరంగ మార్కెట్‌లో మేలిమి రకం సన్న బియ్యం ధరలు సైతం దిగొస్తాయని అంచనా వేస్తోంది. ప్రస్తుత వానాకాలంలో పండిన సూపర్ ఫైన్ బియ్యాన్నే రేషన్ షాపుల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# హిస్టారికల్ మూమెంట్..

1 బిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని అధిగమించింది! అత్యాధునిక సాంకేతికత, సమర్థవంతమైన పద్ధతులతో, మేము ఉత్పత్తిని పెంచడమే కాకుండా స్థిరమైన, బాధ్యతాయుతమైన మైనింగ్ నిర్వహించాం. ఈ విజయం మా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్లకు ఉపయోగపడుతుంది. అలాగే ఆర్థిక వృద్ధికి కూడా తోడ్పడుతుంది. ప్రతి భారతీయుడికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, భారతదేశం గ్లోబల్ ఎనర్జీ లీడర్‌గా ఎదిగే మార్గంలో ఉంది. దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా పనిచేస్తున్న బొగ్గు రంగం, అంకితభావంతో పనిచేసే శ్రామిక శక్తికి మంత్రి హృదయపూర్వక అభినందనలు. ఈ మైలురాయిని సాధ్యం చేసిన వారి అవిశ్రాంత కృషి, నిబద్ధతకు కృతజ్ఞతలు" అంటూ రాసుకొచ్చారు.

# బిఆర్ఎస్ పార్టీ జెండాలు తొలగించడంలో ఆంతర్యమేంటి..?

దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండల కేంద్రంలో గురువారం జరిగిన రైతు నిరసన దీక్ష కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ జెండాలు జనగామ – సూర్యాపేట రహదారి పై ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం ఎలాంటి కారణం లేకుండా ఎన్నికల కొడ్ లాంటి ఆంక్షలు లేనప్పటికీ బిఆర్ఎస్ పార్టీ జెండాలు తొలగించారు .గతంలో ఇలాంటి మీటింగ్లు ఎన్ని జరిగినా ఎప్పుడు జెండాలు తొలగించలేదు కానీ ఇప్పుడు మాత్రం తొలగించడంలో ఆంతర్యమేంటనీ దీని వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయా లేక గ్రామపంచాయతీ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారా? అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు .



# లండన్ పర్యటనలో చిరు.. వారిపై ఫైర్

ఒప్పుకోను. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. ఫ్యాన్స్ మీటింగ్ పేరుతో ఎవరైనా నగదు వసూల్ చేస్తే.. వెంటనే వారికి తిరిగి ఇచ్చేయండి. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండండి. ఎప్పుడు, ఎక్కడా కూడా నేను ఇలాంటి వాటిని ప్రోత్సహించను. మన మధ్య ఉన్న ప్రేమ, అభిమానం వెలకట్టలేనిది. నేను ఇలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోను. మన ఆత్మీయ కలయికను స్వచ్ఛంగా, స్వలాభంకు దూరంగా ఉంచుదామని చిరంజీవి పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలపాటు సినీ రంగానికి చేసిన సేవకు గాను మెగా స్టార్ చిరంజీవిని బ్రిటన్ పార్లమెంట్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది. బ్రిటన్‌లోని అధికార లేబర్ పార్టీ ఎంపీ నవీన్ మిశ్రా ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. అందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరోవైపు చిరంజీవి సరసన హీరోయిన్‌గా త్రిష నటిస్తున్న విశ్వంభర మరి కొద్ది నెలల్లో విడుదల కానున్న సంగతి తెలిసిందే.

# యువత నిరంతరం ప్రజలతో మమేకం అవ్వాలి

## పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి విచ్చేశారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువత బలోపేతం కావాలన్నారు. యూత్ నాయకులు గ్రామాల్లో ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పోరాడాలని సూచించారు. యువత నిరంతరం ప్రజలతో మమేకం అవ్వాలని అన్నారు ప్రతి గ్రామాలలో సోషల్ మీడియా యాక్టివ్ గా ఉండాలని అన్నారు. ప్రతి నాయకులకు కార్యకర్తలకు యువజన నాయకులకు ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య

నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 21) మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామనివాసి తొడుసు మణికర్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరగా అతని యొక్క ఆర్థిక స్థితిగతులు తెలుసు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి తెలియచేయగా వారు 60 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కును తొడుసు మణికర్ కి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాజుల వీరయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నెబోయిన రామ్మూర్తి ,గ్రామ శాఖ అధ్యక్షులు కొనిరెడ్డి మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు భయ్యం వెంకన్న, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల



దశరథ, మండల టీపీసీసీ సోషల్మీడియా కన్వీనర్ కొలిపాక సాయి , ఐఎన్టియుసి అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు,సీనియర్ నాయకులు కన్నెబోయిన అంజయ్య ,చీరిక నరేందర్ రెడ్డి ,కొనిరెడ్డి లింగారెడ్డి , పులగం సంజీవరెడ్డి ,కన్నెబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 21)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టడాన్ని స్వాగతిస్తూ అందుకు 30 సంవత్సరాలు పోరాటం చేసి ఎస్సీ వర్గీకరణ సాధించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి శుక్రవారం నాగారం మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజకవర్గం కళా మండలి అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ఎస్సి ఏబిసి వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సి వర్గీకరణ కొరకు సహకరించిన అన్ని పార్టీలకు అలాగే వర్గీకరణ సహకరించిన అన్ని కులాలు సబ్బండ కులాలకు కులాల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వర్గీకరణ కోసం పోరాటం చేసి అమరులైన మాదిగ బిడ్డల త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కళామండలి అధ్యక్షులు ఎర్ర అనుదీప్, తుంగతుర్తి నియోజకవర్గం ట్రాన్స్ జెండర్ కళామండలి అధ్యక్షులు చిప్పలపల్లి హరిక మాదిగ,మచ్చ నర్సయ్య, నాగారం మండల ఉపాధ్యక్షులు ఘనపురం ప్రసాద్, వర్ధమానుకోట గ్రామ అధ్యక్షులు వంగూరి మహేందర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, తడకమళ్ల నాగమల్లు, లింగయ్య, గద్దల వీరన్న పడిశాల శివ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ లో సీసీహారోడ్ల పనులకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని హా శ్రీరామ్ నగర్ %ూ% బ్లాక్, అంజయ్య నగర్, సిద్దిక్ నగర్, కావూరి హిల్స్ కాలనీలలో హారూ. 2 కోట్ల హా25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ హమీద్ పటేల్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. నాణ్యతలో రాజీపడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హానాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గచ్చిబౌలిలో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శంకుస్థాపనలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, ప్రతి డివిజన్ లో అవసరమైన అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ కాలనీ,నల్లగండ్ల ఎస్సి బస్తి,టీఎన్జీవోస్ కాలనీ,నానక్ రామ్ గుడా,మంగళ బస్తి,ఎస్సి బస్తి,కట్టెల బస్తి,రాయదుర్గం, టెలికాంనగర్ కాలనీ లలో రూ.3 కోట్ల 58 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో హాచేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి హాపీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లతో పాటు అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## మొదటి రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): తెలంగాణ రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు ఈసారి ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించమన్నారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలో శుక్రవారం మూడు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నారు పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఉదయం 8 గంటలనుండి విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకున్నారు . హాలు వద్ద ఏర్పాటుచేసిన బోర్డులో తమ హాల్ టికెట్ నెంబర్ ఈ తరగతి గదిలో కేటాయించారు అనే విషయాన్ని చెక్ చేసు కొని విద్యార్థులు తమ తమ తరగతి గదులలోకి పరుగులు తీశారు పరీక్షా కేంద్రం వద్ద హాల్ టికెట్ ను పరిశీలించడంతోపాటు క్షుణ్ణంగా తన కీలు చేసి లోపలకు అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులను అనుమతిస్తున్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు దేవర్పుల, సెంటర్లో 150 , కామారెడ్డి గూడెం సెంటర్లో 133, చిన్నమదూరు సెంటర్లో 79 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందు హాజరవ్వాలని సూచించారు. విద్యార్థులు పరీక్ష హాల్లోకి మొబైల్ ఫోన్లను తీసుకురావద్దని తెలిపారు వారికి విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు .






## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి హానియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే హాఅరెకపూడి గాంధీ తెలిపారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారానగర్, బాపునగర్, నెహ్రూనగర్, గోపినగర్, శ్రీ మారుతీ నగర్, సెంట్రల్ పార్క్ ఫేస్-1 హాకాలనీలలో రూ. 2 కోట్ల 25 లక్షలతో హానిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ హాగాంధీ శుక్రవారం హాశంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హా సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, యాదాగౌడ్, రాంచందర్, రాజు, ఆంజనేయులు, గోవింద్ చారీ, గోపాల్ యాదవ్, నారాయణ, బసవయ్య, వార్డ్ మెంబర్ కవిత గోపాలకృష్ణ, వార్డ్ మెంబర్ రాము, లక్ష్మణ్, సత్యనారాయణ, సుబ్బరెడ్డి, అరుణాచలం, రాజ్ కుమార్, సుధాకర్, పవన్, పద్మారావు, సుధాకర్ రెడ్డి, రవీందర్, రమణయ్య, చారీ, నర్సింహా రెడ్డి, శ్రీనివాస్, అశోక్, నటరాజ్, నర్సింహా, కుటుంబరావు, అలీం, పవన్, దస్తగిర్, తుకారామ్, శశాంక్, ఎజాజ్, నాని, గఫర్, దానయ్య, శ్రీశైలం,సాయి, వెంకటేష్, రియాజ్, రజాక్, ఖాజా, ఎలియాస్, రవి, అబ్దుల్, మహిళా నాయకురాళ్లు తదితర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి : జగదీశ్వర్ గౌడ్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయింపులు నిదర్శనం. గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు ఉచిత తాగునీటి పథకానికి రూ.300 కోట్లు.మెట్రోకు ఊతం.. రూ. 1,100 కోట్లు.మూసీ సుందరీకరణకు రూ.1500 కోట్లు.ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉస్మానియా నిర్మాణానికి రూ.2,700 కోట్లు.నిమ్స్ ఆస్పత్రి అభివృద్ధికి రూ. 27కోట్లు. ఏఎంఎన్‌జే అభివృద్ధి పనులకు రూ.64 కోట్లు.ప్రభుత్వ ఆస్పత్రుల్లో వచ్చే రోగుల సహాయకులకు భోజనం కోసం మరో రూ.40 కోట్లు.2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి .భట్టి విక్రమార్క శాసనసభలో మొత్తం రూ.3,04,965 కోట్ల,తో బడ్జెట్‌ను రూపొందించి,భాగ్యనగరానికి భారీగా కేటాయింపులు చేసినందుకు గురువారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో కాంగ్రెస్ రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి ,మంత్రులు .బట్టి విక్రమార్క ,.దుద్దిల శ్రీధర్ బాబు ,దామోదర రాజనర్సింహ,పొన్నం ప్రభాకర్ ,శ్రీ.గడ్డం ప్రసాద్ , ఎమ్మెల్సీ.బొమ్మ మహేష్ కుమార్ ,నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయలక్ష్మి చిత్ర పటాలకు నియోజకవర్గ నాయలులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాజధాని నగరం హైదరాబాద్ కు నిధుల వరద కేటాయించడం చాలా హర్షించదగ్గ విషయమని,హైదరాబాద్ రైజింగ్ పేరిట ఇక్కడ ప్రపంచస్థాయి ప్రమాణాలు కల్పించాలని భావిస్తోన్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అదే స్థాయిలో నిధులు కేటాయించిందని తెలిపారు. గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పన,అభివృద్ధిలో కీలకమైన జీహెచ్ఎంసీపై సర్కారు ప్రత్యేక దృష్టి పెట్టి 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి రూ.3,101.21 కోట్లు కేటాయించడం చాలా సంతోషం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మహిపల్ యాదవ్,జీవి రెడ్డి,రాజు,హున్య నాయక్,ప్రసాద్ తన్నీరు,డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,బ్రహ్మయ్య యాదవ్,కిట్టు,వెంకట్ రెడ్డి,శ్యామలేట్ కృష్ణ,ప్రభు,సత్తిరెడ్డి,బాబ్జి,శ్యామ్,లోకేష్, కేశవులు, రాంబాబు,రందస్,బసవరాజ్,కృష్ణ ముదిరాజ్, హుస్సేన్, మైనారిటీ నాయకులు మునఫ్ ఖాన్, ముక్తార్,ఇస్మాయిల్,హనీఫ్,ప్రేమ యాదవ్, సురేష్,కోటేశ్,స్వామి,చందు,శ్రీను నాయక్,ప్రేమ, రఘు,సంజయ్,ధనరాజ్,సర్దార్ మహిళలు అనిత, మంజుల, సీతమ్మ, సావిత్రి, రమ్య,నళిని, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్ర కు రాష్ట్రపతి ముర్ము ఆహ్వానం

నమస్తే హైదరాబాద్ : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావు తదితర ఎంపీలతో కలిసి రాష్ట్రపతి భవన్ లో శుక్రవారం ఉదయం అల్పాహారం తీసుకున్నారు.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సందర్భంగా ఆనవాయితీ ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభల సభ్యులను ఆహ్వానించి అల్పాహార విందునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో తన సహచర సభ్యులు సురేష్ రెడ్డి, దామోదర్ రావులతో పాటు రాష్ట్రపతి ముర్మును కలిశారు, అల్పాహారం,తేనీరు తీసుకున్నారు.





## ఆధునిక సౌకర్యాలతో నూతనంగా నిర్మించిన రైల్వే హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించాలి

### దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసి వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు

### సానుకూలంగా స్పందించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్

నమస్తే హైదరాబాద్ : :దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి,బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,కాజీపేట ప్రాంతానికి చెందిన బీజేపీ జిల్లా నాయకులు శుక్రవారం కాజీపేట రైల్వేస్టేషన్ కి విచ్చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి నూతనంగా ఆధునిక హంగులు,సౌకర్యాలతో కాజీపేటలో నిర్మించిన రైల్వే హాస్పిటల్ ను వెంటనే ప్రారంభించి,డాక్టర్లను, సిబ్బందిని నియమించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కొరతు రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్ కి వినతి పత్రం అందజేశారు.దీని పై సానుకూలంగా స్పందించిన జిఎం త్వరలోనే హాస్పిటల్ ను ప్రారంభించి సేవలను ప్రారంభిస్తామని సానుకూలంగా స్పందించారని రావు పద్మ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల శ్రీకాంత్ పటేల్,తోపుచర్ల మధుసుధన్ రావు, ఎండీ చాంద్ పాషా,కాయిత రాజ్ కుమార్,భగవాన్ ఉపాధ్యాయ,శ్రావణ్ యాదవ్,గందసిరి శ్రీకాంత్, రేనుకుంట్ల కళ్యాణ్,జరీనా,తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరం విజయవంతం





**నమస్తే హైదరాబాద్ :** ఎంజిఎం హాస్పిటల్ వరంగల్ లో స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్,నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే. యాదవ రాజు,సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే. యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో,భారత్ లో 28 రాష్ట్రాలు,6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్ బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కొత్తకొండ అరుణ్ కుమార్,బొట్టు కమలాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 105 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ కిషోర్,నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే. యాదవ రాజు,సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్,ఆర్ఎంఓ అంబి శ్రీనివాస్,ఎంజిఎం బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ ఆశాదేవి,బ్లడ్ బ్యాంక్ మోటివేటర్ మహేష్, వాగ్దేవి ఎన్ఎస్ఎస్ వాలంటరీస్,ఎస్.పి.ఎఫ్ ఎస్ఐ తిరుపతి రెడ్డి,ఏఎస్ఐ ఆదినారాయణ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,శీలమంతుల అమర్,కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువాల పృథ్వీ,ఉప్పరపల్లి రాజ్ కుమార్,జాన్సన్,సంతోష్, మునిగాల రాంప్రసాద్,ఊరటి రవికుమార్,సృజన, జ్యోతి,భావన,బిటుకూరి యాకయ్య,అనిల్, పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్),యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రవేష్,మండల భూపాల్,కుమారస్వామి,కృష్ణ,ప్రశాంత్,కిషోర్, రాజేష్,సాయి,సంపత్,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

## సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ

### హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్

### కేయూ రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రారంభమైన జాతీయ సెమినార్

**నమస్తే హైదరాబాద్ :** :దేశంలోని విభిన్న జాతులు,కులాలు,మతాలు,బహుళ సంస్కృతి, సాంప్రదాయాలతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు,ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్
జి.హరగోపాల్ అన్నారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు,ప్రజాస్వామ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ,ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయుతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకు లోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. ఒకే దేశం –ఒకే ఎన్నిక భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు. 1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు. 1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు,గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబంధాలు కనుమరుగై,మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.
నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను,ప్రశ్నించేతత్వాన్ని,ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని,ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు,సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్





వి.రామచంద్రం (కేయూ రిజిస్ట్రార్),గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్( కేయూ ప్రిన్సిపాల్),ప్రొఫెసర్ జోష్ జార్జ్ (ముంబై యూనివర్సిటీ),డాక్టర్ జి.కృష్ణయ్య (బి.ఓ.ఎస్. రాజనీతి శాస్త్ర విభాగం)లు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు,డాక్టర్ లక్ష్మీనారాయణ,డాక్టర్ సంజీవ్,డాక్టర్ లలిత కుమారి,డాక్టర్ విజయ్,డాక్టర్ భాగ్యమ్మ,పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## మీడియా పాలసీని ప్రకటించాలి-పురుషోత్తం నారగౌని

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక

### పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

### తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** :ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్టరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు,ఛానల్ సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ పాల్గొన్నారు.

మంచిర్యాల జిల్లా కమిటీ:
జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్,ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్,కోశాధికారిగా ఎం.మనోజ్,ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్,కే.సారయ్య,బి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి.శ్రీనివాస్,ఎం వినోద్ ఏ సత్యనారాయణ ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ,వెంకటేష్,లక్ష్మణ్,ఈసీ మెంబర్లుగా బి.వెంకటేష్,బి.రవీందర్, రాజేశ్వరరావు,షంషీద్,సతీష్ లు ఎన్నికయ్యారు.

## అర్హులైన యువకులందరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తాం

### రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలి

### పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** :అర్హులైన యువకులందరికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపర్తి మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని యువ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువత కీలక పాత్ర పోషించారని,సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని,పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని,అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల వారి విమర్శలను సమర్థవంతంగా తిప్పి కొట్టాలని,అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకపోవాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికలలో,యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని,మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ వికాసం పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, మండలంలోని అన్ని గ్రామాల గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మహాత్మా..మీ దారిలో.. మేము సైతం

## గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యం
## పి.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుధారాణి కృష్ణంరాజు
## పి.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఆర్గనైజేషన్ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు






**నమస్తే హైదరాబాద్ :** మహాత్మా..మీ దారిలో.. మేము సైతం అంటూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతూ తమదైనా శైలిలో ప్రజలను చైతన్యవంతులుగా మార్చడంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుధారాణి కృష్ణంరాజు కీలక పాత్ర పోషిస్తున్నారు. 2022 సంవత్సరంలో నాటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పురుడు పోసుకున్న ప్రగతి మహిళా సామాజిక సాహిత్య సాంస్కృతిక సంస్థ జన శిక్షణ సంస్థాన్ సహకారంతో స్వయం సహాయక గ్రూపు సభ్యులకు వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాలు గత మూడు సంవత్సరాలుగా నిరంతరం కొనసాగిస్తున్నారు. అదేవిదంగా అనాథ పిల్లలకు,పేదవారికి,వికలాంగులకు,సామాన్య జనాలకు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు చురగొంటూ ఆదర్శంగా నిలుస్తుంది. సంగీతం,సాహిత్యం,సాంస్కృతిక రంగాలలో ప్రతిభావంతులను ప్రోత్సహించడానికి యస్.పి బాలు పేరుతో గాయని,గాయకులకు సంగీత విభావరి కూడా నిర్వహిస్తూ,నృత్యం,స్వయం ఉపాధిలో ప్రతిభను కూడా ప్రోత్సాహిస్తూ ముందుకు సాగుతున్నారు. అంతేకాక కవి సమ్మేళనంలు, పుస్తకం ఆవిష్కరణలు,జాతీయ పండుగలు,దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం కోసం వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి సాధ్యమైనంత మేర రక్తం అవసరం ఉన్న వారికి రక్తాన్ని సకాలంలో అందిస్తూ సేవే పరమావధిగా పని చేస్తోంది. మరికొంత మందికి ఆరోగ్య సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపులు సైతం ఏర్పాటు చేసి వారికి ఉచితంగా మందులు, వైద్య సేవలు అందించారు. ఇటీవలే నిర్వహించిన మెడికల్ క్యాంపు విజయవంతంగా ముగించారు. మునుముందు ఇంకా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని సంస్థ నిర్వాహకులు సుధారాణి కృష్ణంరాజు తెలిపారు.

మహాత్మా! మీ దారిలో మేము సైతం.. అంటూ ఓ బృహత్తర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి భారత జాతి పితా మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం మరింతగా శ్రమిస్తూ ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా జనంతో కలిసి పని చేయాలని,అక్టోబర్ 2025 వరకు గాంధీ జయంతి సందర్భంగా 1000 సభ్యులను చేర్చుకొని భారీ సభ ఏర్పాటు చేసి సంస్థకు జాతీయ స్థాయిలో పేరు సంపాదించాలనే పట్టుదలతో పి.ఎం.ఎస్.ఎస్.ఎస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుధారాణి కృష్ణంరాజు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలతో కార్యాచరణను మొదలుపెట్టారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రజలందరి ప్రోత్సాహం ఉండాలని అండగా నిలవాలని కోరుతున్నారు. ఈ సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ సామాజిక వేత్త పీవీపీ అంజనీ కుమారికి సరోజినీ నాయుడు ఎక్సలెన్సీ అవార్డు( నైటింగేల్ ఆఫ్ ఇండియా ), విశ్రాంత నాయాపూల్ జీఎంహెచ్ డాక్టర్ సుజాతకు (ధన్వంతరి ఎక్సలెన్సీ అవార్డు), ప్రముఖ జర్నలిస్ట్ సామాజిక వేత్త ఎన్.శ్రీలత రాణి కి నారీ శక్తి అవార్డు, ప్రముఖ గాయని భువన రాధ బహుళ గాయని (నారీ రత్న) అవార్డు,సింగర్ నాగశివ రామ్ (జూనియర్ బాలు) కు (ఎస్.పి బాలు ఎక్సలెన్సీ సింగర్ ) అవార్డులను మార్చి 11వ తేదీన హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు కళాభారతి వేదికలోని సిటీ కల్చరల్ హాల్ లో అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రముఖులు చేతుల మీదుగా మెమెంటో అందజేసి సన్మానించి వివిధ రంగాలలో ప్రతిభను చూపుతున్న వారిని ప్రోత్సహిస్తున్నారు. ఇంక ముందు కూడా మంచి కార్యక్రమాల నిర్వహణకు అందరి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీనివాన్ వనునూరి, హాస్య బ్రహ్మ శంకర నారాయణ,సభాధ్యక్షులు విశిష్ట అతిథులు మౌన శ్రీ మల్లిక్






సినీ గేయ రచయిత,రాయారావు విశ్వేశ్వర్ రావు పాటల రచయిత,జ్యోతి చంద్ర శేఖర్ మాజీ సర్పంచ్,ప్రేమా రెడ్డి (కుషాయిగూడ పోలీసు ఆఫీసర్) సుధారాణి కృష్ణంరాజు (పి.ఎం.ఎస్.ఎస్, ఎస్ ఆర్గనైజేషన్ చైర్ పర్సన్),కొండా రవిందర్ (ప్రముఖ జర్నలిస్టు సామాజిక వేత్త స్టేట్ కో ఆర్డినేటర్) తదితర ఆత్మీయ అతిథులు పాల్గొన్నారు. మానవ జాతి మనుగడకే ప్రాణం పోసిన మగువ టైటిల్ తో ఆద్యంతం ఎంతో రసవత్తరంగా భువన రాధ,నాగ శివరామ్ (జూనియర్ బాలు) నేతృత్వంలో స్వర గాన లహరి అద్భుతంగా శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. అదేవిదంగా అతిథులు శంకర నారాయణ మాటలు మండుటెండలో చల్లదనం కురిపిస్తూ హాస్యాన్ని పండించారు. ముఖ్య అతిథి మహిళలను అభినందిస్తూ ఇచ్చిన సందేశం మహాద్భుతం. మౌన శ్రీ మల్లిక్ వారి సినీ గేయ రంగాలలోని ప్రస్థానం అనుభవాలు అందరికీ ఆదర్శం. కష్ట పడి పైకి రావడంలో వారి శ్రీమతి ప్రోత్సాహం మహిళలందరికీ ఆదర్శంగా నిలిచింది. అంజనీ కుమారి,రాయారావు విశ్వేశ్వర్ రావు,జ్యోతి,ప్రేమా రెడ్డి,భువన రాధ, జూనియర్ బాలు అన్నిరంగాల్లో అవకాశాలు అంది పుచ్చుకోవాలని అలాగే డాక్టర్ సుజాత 81 సంవత్సరాల వయసులోను ఎంతో ఆరోగ్యంగా ఉంటూ ఇప్పటికి సేవలు అందించడానికి అద్భుత రహస్యం కుటుంబ ప్రోత్సాహమేనని తమ సమయ పాలన గురించి వివరిస్తూ అందరు ఆవిధంగా మహిళలు ఎదగాలని కోరుకున్నారు. చివరిగా సంస్థ అధ్యక్షులు సుధారాణి కృష్ణంరాజు కో ఆర్డినేటర్ పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ తమకు అండగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి,మేయర్ పారిజాత,జి.రమా శంకర్,ప్రముఖ న్యాయవాది కాలనీ పెద్దలు రామ్ రెడ్డి,స్రవంత్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మెహర్ సుబ్రహ్మణ్యం,కాలనీ ప్రెసిడెంట్ కె.వి సాయిబాబు,జగన్,బడంగ్ పేట కార్పొరేటర్ ఇంద్రసేన,సర్పంచ్ జ్యోతి,హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ,అంజనీ కుమారి,గంటా మనోహర్ రెడ్డి, రాయరావు విశ్వేశ్వర్ రావు,భిక్షు నాయక్,విఘ్నేష్ భరద్వాజ,మౌనశ్రీ మల్లిక్,శ్రీలత,సంస్థ సభ్యులకు కాలనీ సొసైటీకి,అనేక మంది పెద్దలకు,కుటుంబ సభ్యులకు,శ్రేయోభిలాషులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**సోదర భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందు**
**ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట**

**నమస్తే హైదరాబాద్ :** : మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖాజీపేట దర్గాలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా,జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య,పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. ఖాజిపేట దర్గాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఖర్జురా తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందని,పశ్చిమ నియోజకవర్గ









పరిధిలో ఏడు ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను ఢీకొన్న లారీ

**ఒకరు మృతి,నలుగురికి తీవ్ర గాయాలు,ఐదుగురికి స్వల్ప గాయాలు**



**నమస్తే హైదరాబాద్ :** :వ్యవసాయ కూలీలతో వెళ్తున్న ఆటోను లారీ ఢీకొన్న సంఘటనలో చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ(38)మృతి చెందగా ఐదుగురికి స్వల్ప గాయాలు,మరో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరు మండలం చర్లపాలెం వైపు నుండి మరిపెడ వైపు మిర్చి ఏరడానికి కూలీలను తీసుకువెళ్తున్న ఆటోను నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు ఇటుక బట్టీల దగ్గర గుర్తుతెలియని లారీ స్వల్పంగా ఢీకొనడంతో అదుపుతప్పి పల్టీలు కొట్టింది. గాయాలైన వారిని స్థానిక పోలీసులు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు కారణమై ఆపకుండా వెళ్లిన లారీ ఆచూకీ కోసం పోలీసులు అన్వేషణలో ఉన్నారు.

NH paper 22-03-25 (4).pmd 5 3/22/2025, 5:20 AM

# నిరుద్యోగులకు గొప్ప వరం- రాజీవ్ యువ వికాస పథకం : బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



నమస్తే హైదరాబాద్ :
బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, ఎనిమిదో వార్డు ఇంచార్జ్ పట్టణంలోని 8వ వార్డులో రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు ఈ దేశ ప్రతిపక్ష నాయకులు శ్రీ రాహుల్ గాంధీ గారు రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగ లేకపోయినా స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో, కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ఆదేశం సారం కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం నిరుద్యోగులకు వరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వారు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 8వ వార్డులో రాజేందర్ నగర్ జాంఖాన్ గూడెం చౌరస్త నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దరఖాస్తులను ఆన్ లైన్ చేసుకోవడం కోసం దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువతకు 75 యూనిట్లలో ఎవరికి నైపుణ్యం ఉన్న పథకాన్ని వారు అప్లై అప్లై చేసుకోవాలని మీ ఆర్థిక బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. ఉదిత్ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి సహకారంతో రాజీవ్ యువ వికాస పథకం గత రెండు రోజుల క్రితం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ప్రతి సంవత్సరం ఇన్కమ్ సర్టిఫికేట్ రెగ్యులర్ గా ఉండాలి కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకులకు ఇన్కమ్ సర్టిఫికెట్ ఇబ్బందులు లేకుండా తాసిల్దారు గారు చూడడం కోసం ఆర్డీవో గారితోని ప్రత్యేకంగా మాట్లాడుతామని తెలియజేశారు యువతకు అందుబాటులో ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో దరఖాస్తు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు,కాస్ట్, ఇన్కమ్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో సంబంధించిన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపే శివ, ఎండి ఇఫ్తాకార్, సిరిపంగ నాగరాజు, కూర శివకుమార్, ఎండి అఖిల్, చందుపట్ల విశ్వేశ్వరరావు, కడారి నరేష్, బత్తుల బాబు, కూర నాగేందర్, మహిళా సంఘం సభ్యురాలు ఇట్టబోయిన పావని,ఇట్టబోయిన భాను తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ స్టేడియంలో రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ ప్రోటోకాల్ గురించి స్పీకర్ కి పిర్యాదు

నమస్తే హైదరాబాద్ :
ఉప్పల్ లోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ విషయం గురించి స్పీకర్ ప్రసాద్ కుమార్ గారిని కలసి చర్యలు తీసుకోవాలని కోరిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. సానుకూలంగా స్పందించిన స్పీకర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



# సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సధస్సు






నమస్తే హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కు చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నల్లగొండ జిల్లా కేంద్రంలో ఆపదమిత్ర వాలంటీర్స్ కు హెచ్ఐవి మరియు సుఖ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. జిల్లా వైద్య శాఖ అధికారి పుట్ట శ్రీనివాస్ ఆదేశానుసారం అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి గారు సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి ఆర్ డి ఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ శారద గారు మాట్లాడుతూ జిల్లాలో ఎయిడ్స్ నిర్మూలించడానికి కౌన్సిలర్స్,ల్యాబ్ టెక్నీషియన్స్ వివిధ స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. ఆపదమిత్ర వాలంటీర్స్ కి హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన అవసరమని దాంతో వారు సామాజికంగా పది మందిని అవగాహనతో మెలిగేలా చూడాలని కోరారు. అలాగే డి ఆర్ డి ఏ డి పి ఎం మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అంటే టెస్ట్ చేసుకోవడానికి నిరాకరించకుండా అందరూ సంపూర్ణ కేంద్రాలకు వెళ్లి టెస్టులు చేయించుకుని వారిచే సలహాలు సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. ఫోర్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం చాలా ఆనందదాయకమని సంపూర్ణ సురక్ష కేంద్రం వారికి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ సుధాకర్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి వచ్చే విధానాలను అవి రాకుండా అవలంబించాల్సిన మార్గాలను అసురక్షితమైన లైంగిక సంబంధాలు లేకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఒకవేళ ఎవరైనా హెచ్ఐవి బారిన పడినట్లు అయితే వారిని వివక్షకి గురి చేయరాదని హెచ్ఐవి యాక్ట్ 2017 ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. ఎవరికైనా డౌట్ ఉన్నట్లయితే సంపూర్ణ సురక్ష కేంద్రాల్ని సందర్శించి టెస్టులు చేసుకోవాలని కోరారు. అలాగే డిస్టిక్ ఐ సి టి సి సూపర్వైజర్ సంపతయ్యగారు మాట్లాడుతూ తల్లి నుండి బిడ్డకు సిఫిలిస్ హెచ్ఐవి రాకుండా వైద్యం సేవల్ని అందించుకోవాలని రాబోయే తరాలు సురక్షితంగా ఉండేలా పనిచేయాలని తెలియజేశారు. మరియు సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్ గారు మాట్లాడుతూ రిస్క్ బిహేవియర్ తో ఉన్న ప్రతి ఒక్కరు సంపూర్ణ సురక్ష కేంద్రానికి ఐ సి టి సి లో పరీక్ష చేయించుకోవాలని తప్పనిసరి పరిస్థితుల్లో కండోమ్ తప్పక వాడాలని కోరారు అధిక సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1097 ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమం నిర్వహణలో సహకరించిన డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శేఖర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అడిషనల్ డైరెక్టర్ శారద,డి ఆర్ డి ఏ డి పి యం మోహన్ రెడ్డి, ఫోర్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు,డి పి ఎం సుధాకర్, డిఐఎస్ సంపతయ్య, సంపూర్ణ సురక్ష మేనేజర్ రమేష్, మొబైల్ ఐ సి టి సి టెక్నీషన్ జయకుమార్ సంపూర్ణ సురక్ష ఔట్రిచ్ వర్కర్స్ వేణు, శ్రీలక్ష్మి మరియు %శ్రీ఼ం% లింకు వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి

## బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగబడాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్




నమస్తే హైదరాబాద్ :
అనాజీపురం గ్రామంలో సిపిఎం పాలనలో గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ఎర్రజెండాతోనే ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ అన్నారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన " ఓటర్ చేతన్యం - ప్రజా చైతన్య యాత్ర " సందర్భంగా అనాజిపురం గ్రామంలో గురువారం రాత్రి సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్ అద్యక్షతన జరుగగా ఈ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా యండి. జహంగీర్ మాట్లాడుతూ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కులమం, మతోన్మాదం పేరు దేశంలో ప్రజల మధ్యన అలజడలు పెంచారని ఆవేదన వెలిబుచ్చారు. దేశవ్యాప్తంగా ఐక్యంగా ఉన్న ప్రజల మధ్యన అంతరాలను సృష్టించారని అన్నారు. మరోపక్క కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ధరలు పెంచడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారని అన్నారు. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగి ప్రజలు కనీసం రెండు పూటల తిండి తినలేని పరిస్థితులు దాపురించాయని అన్నారు. ఈ మధ్యకాలంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అర్థులంగా పేదలకు మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నదని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంతో పాటు ప్రభుత్వ రంగాలను కూడా నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ ఎన్నికల హామీలను అమలు చేసే విధంగా తమ బడ్జెట్ లేదని ఈ పరిస్థితిలో యాదాద్రి భువనగిరి జిల్లా సంక్షేమానికి, ప్రాజెక్టుల పూర్తికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని అన్నారు. రానున్న కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

ఇంకా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ప్రజా సంఘాల జిల్లా నాయకులు వనం రాజు, చింతల శివ, వడ్డబోయిన వెంకటేష్, రాహుల్ సిపిఎం మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్ , శాఖ కార్యదర్శిలు ఏదునూరి వెంకటేష్ , కడారి కృష్ణ నాయకులు ముచ్చపతి బాలయ్య , బొల్లెపల్లి స్వామి, కిషన్, నవీన్, బిక్షపతి, ప్రవీణ్, గణేష్,బాను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొర్రెలు తిరగబడతాయ్, బూతులాపురం అనే కళారూపాలు ప్రదర్శించారు.

# బీబీనగర్ తహశీల్దార్ ను సస్పెండ్ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్

నమస్తే హైదరాబాద్ :
బీబీనగర్ మండలం పడమట సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్స్ జనరేషన్ కు బాధ్యులయిన తహశీల్దార్ను జిల్లా కలెక్టర్ గారు సస్పెండ్ చేశారులిరెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు



# కెసిఆర్ అవినీతి, అక్రమాలపై సర్కార్ దర్యాప్తు చేపట్టాలి

## ప్రజా సమస్యలపై మాట్లాడని కేసీఆర్ ను గవర్నర్ బర్తరఫ్ చేయాలి
## కెసిఆర్ ఫాంహౌజ్ వీడి నిండా ముంచిన నిర్వాసితులను ఆదుకోవాలి
## కాంగ్రెస్ పోరు బాటలో సిద్ధిపేట డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి







నమస్తే హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ప్రభుత్వం దర్యాప్తు చేపట్టాలని, ప్రజలకు అందుబాటులో ఉండని, అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఆయనను గవర్నర్ వెంటనే బర్తరఫ్ చేయాలని కోరారు. పోరు బాటలో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కోడక%శీ%డ్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిద్దిపేట కలెక్టరేట్ నుండి ప్రారంభమైన పోరుబాట ర్యాలీ గవర్నర్ కార్యాలయం వరకు ఉంటుందని, అయితే ప్రజా సమస్యలు పట్టని, మల్లన్న సాగర్ నిర్వాసితులను నిండా ముంచిన కెసిఆర్ కు బుద్ధి చెప్పడమే లక్ష్యంగా భారీ కార్యకర్తల ర్యాలీతో పోరుబాట చేపట్టినట్లు స్పష్టం చేశారు. మల్లన్న సాగర్, కొ%శీ%డ పోచమ్మ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు అసెంబ్లీలో లేవనెత్తకుండా కెసిఆర్ తప్పించుకు తిరుగుతున్నట్లు ఎద్దేవా చేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలను ఆదర్శ కాలనీ అన్న కెసిఆర్, హరీష్ రావు అక్రమాల ఫలితంగా జనం చస్తే బొంద పెట్టేందుకు కూడా స్థలం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితుల సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాయగా, మరి వారి సమస్యలు అసెంబ్లీలో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. ప్రాజెక్టుల నిర్మాణం, పరిహారం చెల్లి%శీ%పు, ప్లాట్ల కేటాయింపు, ఇండ్ల నిర్మాణాల్లో అక్రమాలు బయటపడతాయనే భయంతో ముంపు బాధితుల సమస్యలు లేవనెత్తడంలేదని ఆన్నారు. గజ్వేల్ లో కమిషన్లు వచ్చే భవన నిర్మాణాలు తప్ప పేదలకు ప్రయోజనం జరిగే పనులేమీ లేవని తెలిపారు.

గజ్వేల్ పరిధిలో రూ కోట్ల అభివృద్ధి జరిగిందని టిఆర్ఎస్ అంటు%శీ%డగా, రింగ్ రోడ్డు నిర్మాణం ఎందుకు నిలిచిందని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో అధికారం కోల్పోయినా కేటీఆర్, హరీష్ రావులకు అహంకారం తగ్గలేదని ఎస్సీ, ఎస్టీ ప్రజాప్రతినిధులు, స్పీకర్, గవర్నర్లను కూడా వారు అసభ్య పదజాలంతో దూషించడం వదల లేదని ఆరోపించారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా15 నెలలుగా అందుబాటులో లేని కేసీఆర్ ఇప్పటివరకు రూ 58 లక్షలు జీత బత్యాలు పొందినట్లు చెప్పారు. ఇక్కడి సమస్యలు పరిష్కరించకుండా ఆయన జీతభత్యాలు ఎలా తీసుకుంటారని నిలదీశారు.

అభివృద్ధి పేరిట కెసిఆర్ చేసిన అప్పులు, వడ్డీలకే రాష్ట్ర ఆదాయం సరిపోతుండగా, కడుపు చేత పట్టుకొని వచ్చిన నిర్వాసితులను బిఆర్ఎస్ గద్దలు వదలక పోవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి రవాణా ఖర్చుల పేరిట రూ 50 వేలు చొప్పున ఎవరికిచ్చారో...? చెప్పాలని, ఈ విషయంలో సుమారు రు 20 కోట్లు దండుకున్నట్లు పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, అప్పటి కలెక్టర్ వెంకట్రా%శీ%రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు చేసిన తప్పిదాలను కాంగ్రెస్ పై నెట్టడం సిగ్గుచేటని, నిర్వాసితులను నిండా ముంచిన బిఆర్ఎస్ నేతలకు వారి ఉసురు ముడుతుందని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి పేరిటనాలుగైదు శాతం వడ్డీకి ఎన్నో సంస్థలు అప్పులు ఇస్తుండగా, కెసిఆర్ 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చి కమిషన్ల కోసం కాంట్రాక్టర్లకు దోచిపెట్టిండని తెలిపారు. లక్షల కోట్ల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన కేసీఆర్ , కేటీఆర్, హరీష్ రావులకు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వ%శీ% గజ్వేల్ నియోజకవర్గానికి కసిఆర్ రూ 100 కోట్ల రుణమాఫీ చేయగా, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రు 237 కోట్ల రుణ మాఫీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదుగాని శివులు నాయకులు అంజి యాదవ్, జంగం రమేష్ గౌడ్, ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, అస్గర్, అజహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కోనమైన కన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చాడ చెరువులో మట్టి మాఫీయా

## పంట పోలాలకు కాకుండా ఇటుక బట్టీలకు చేరువు
## మట్టి తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు....

నమస్తే హైదరాబాద్ : సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పంట పోలాలకు చెరువు మట్టి తరలించి అధిక దిగుబడి పొందడం నాటి నుండి నేటి వరకు ఉన్న ఆనవాయితి,అయితే రైతుల నోట్లో మట్టికోట్టి చాడ చెరువులో చెరువుమట్టిని దళారులు రాత్రింబవళ్ళు సుమారు 6 హిటాచీలు,30 టిప్పర్ల సహాయంతో తరలిస్తూ చెరువును నిలువు దోపిడి చేస్తూ సోమ్ము చేసుకుంటున్నా పట్టించుకునే నాధుడే కరువైనాడని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో గతంలో ఇసుకను ఇసుక కాంట్రాక్టర్ లు గ్రామాలలో కొంత మంది పలుకుబడి కలిగిన పెద్ద మనుషులకు డబ్బులు ఎరగా చూపి లక్షల విలువగల ఇసుకను దోచేసెవారు.అదే తరహాలో ప్రస్తుతం చాడ గ్రామపంచాయతికీ 10 లక్షల రూపాయలు చెల్లించడంతో పాటు చెరువులలో చెరువు మట్టిని తరలించడానికి కొంత మంది అధికారులు,పెద్ద మనుషులకు నజురానాలు అప్పజెప్పి వారి సహకారంతో అక్రమంగా రవాణా చేస్తూ ప్రజల మట్టిని దోచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. 5,,6 రోజులనుండి రేయింబవళ్ళు మట్టి రవాణా జరుగుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయినా అధికారులు అటువైపు కన్నేత్తి కూడ చూడడం లేదని ఆరోపిస్తున్నారు. మాకు మైనింగ్,ఇరిగేషన్ అధికారులతో పరిమిషన్ ఉన్నదని మాకు ఎదురేలేదని పని ప్రదేశంలో సూపర్‌వైజర్ లు అంటున్నారు. ఎంత పరిమిషన్ ఉన్నప్పటికీ మట్టి రవాణా జరుగుతున్న ప్రదేశంలో వాహన డ్రైవర్లు,సూపర్‌వైజర్ లు మాస్కులు,సానిటైజర్లు వాడాలని ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అలాంటివి ఏమీ వాడడం లేదని,రోడ్డు వెంట దుమ్ము, దూళీ విలయతాండవం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు .కాగా హిటాచి లతో చెరువులోని నల్లమట్టిని మొత్తం తవ్వడంతో రాబోయే వర్షాకాలంలో వర్షం నీరు నిల్వ ఉండకుండా పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం ముంచుకోస్తుందని ,చెరువులో నీరు నిల్వ ఉండకపోతే చుట్టుప్రక్కల రైతులు బావులు,బోర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయిగిరి -మోత్కూర్ ప్రదాన రహదారి ఇటీవలనే నిర్మాణం చేస్తున్నారని, కాటేపల్లి బ్రిడ్జి వద్ద రోడ్డు మీద కిలో మీటర్ వరకు ఇంకా బి టి వేయాల్సి ఉండడంతో రోడ్డు మీద వచ్చిపోయే వాహనాల దుమ్ము, ధూళీ తో పాటు టిప్పర్ల దుమ్ము దూళీ లతో రోడ్డుపై కండ్లు,ముక్కులు మూసుకోని నడపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. చెరువును లోతు చేస్తున్నట్లు ప్రజలకు చెప్పుతున్నప్పటికీ చెరువులో నీరు నిల్వ ఉండకుండా పోయే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏదీ ఏమైన ఉన్నతాధికారులు మట్టిమాఫియాను పూర్తిస్థాయిలో విచారణ చేసి ప్రజలందరికీ ఉపయోగపడే విదంగా రైతుల పోలాలకు చెరువు మట్టి తరలింపు చర్యలు తీసుకోవాలని అవినీతి మట్టి మాఫియాకు సహకరించిన అధికారులపై కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


రిజర్వాయర్ కట్టను తలపిస్తున్న చెరువు మట్టి డంపు గత 5,6 రోజులుగా చాడ చెరువులో నుండి రవాణా జరుగుతున్న చెరువు మట్టి ని కాటేపల్లి దగ్గర మిషన్ బగీరథ ట్యాంక్ వెనుక బాగంలో రిజర్వాయర్ కట్టను తలపించేవిదంగా రైతుల చెలకలలో కిలో మీటర్ పోడవు దూరంలో నిల్వపోస్తున్నారు.నిల్వ పోసిన మట్టిని అక్కడి నుండి ఎక్కడికి తరలిస్తారోనని ప్రజలు అనుకుంటున్నారు.ఇంత జరుగుతున్నా ఎవరూ పట్టించుకోకపోవడంతో అమ్యామ్యాలతో సర్దుకుంటున్నారా అని గుస గుసలు విన్పిస్తున్నాయి.

# కె హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు
## ప్రారంభించిన టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు



నమస్తే హైదరాబాద్ : ఆత్మకూరు(యం) మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు వేసవికాలం దృష్టి లో ఉంచుకొని 10 వ తరగతి పరిక్ష రాస్తున్న విద్యార్థులకు మరియు ప్రజలకు దాహం తీర్చడం కోసం చలి వేంద్రాన్ని కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత%డ% బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక తాజా మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి ప్రారంబించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న,కోరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, బీఆరెస్స్ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అజిమొద్దిన్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బసాయిలు, బీఆరెస్స్ పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,నాతి స్వామి గౌడ్,ఎలిమినేటి ఎలెందర్,రంగ సత్యనారాయణ,గరిదాసు లింగయ్య, మజ్జిగ రాంబాబు,సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి చంద్రయ్య, బీఆరెస్స్ మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, పాశం శేఖర్,కురెళ్ళ వినయ్ కుమార్,పంజాల రాజు,గట్టు విశాల్,కురెళ్ళ మణి కుమార్,మాద నరేష్,లోడి ప్రదిప్,ఎలగందుల సాయి కుమార్,నాతి బిక్షపతి,బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించి/ తిరస్కరించిన నల్లగొండ జిల్లాలోని 9 మండలాల కార్యాలయం గార్లపై హైకోర్టు లో పిటిషన్



నమస్తే హైదరాబాద్ : సమాచారం ఇవ్వలేదని హై కోర్టులో పిటిషన్ వేసినట్లు నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలం పెరిందేవిగూడెం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఉబ్బని రాజు విలేకరులతో తెలిపారు.నల్లగొండ జిల్లాలోని 9 మండలాల %వీణూ% కార్యాలయం %ూ×ూ% గార్లకు తేది : 01-02-2025 సమాచార హక్కు చట్టం -2005,ప్రకారం ఆయా మండలాల్లలోని గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులు / ఖర్చులు,ఆడిట్ వివరాలు తదితర అంశాలపై సమాచారం కోరుతూ దరఖాస్తు చేసుకున్నాను అని, సమాచారం కోరి 40 రోజులు దాటినా కుడా సమాచారం ఇవ్వలేదని, కట్టంగూర్ ఎం పి డి ఓ కార్యాలయం పి ఐ ఒ, నా దరఖాస్తు తిరస్కరించి ఆ దరఖాస్తు నాకే పంపించాడు, సమాచార హక్కు చట్టం -2005, సెక్షన్ 6(1),7(1),7(1),21(1) ప్రకారం నేను కోరిన సమాచారం అంతా ఇప్పించవలసిందిగా పిర్యాదులో పేర్కొన్నాడు, అలాగే సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం / తిరస్కరించిన సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగ పరుస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు..

# మాలల ఆత్మ గౌరవసభ హాలో మాల చలో సూర్యాపేట

నమస్తే హైదరాబాద్ : /ఈనెల 29వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ రోడ్డు ఆర్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్, సూర్యాపేట నందు " మాలల ఆత్మగౌరవ సభ సంబంధించిన కరపత్రాన్ని తిరుమలగిరి చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం ముందు శుక్రవారం నాడు మాల మహానాడు సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ గంట యాకోబు, మండల అధ్యక్షులు గంట సందీప్ ఆవిష్కరించి మాట్లాడుతూ. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆవిర్భవించి 28 సంవత్సరాలు కావొస్తుంది అయినా ఉద్యమం ఇంకా కొనసాగుతుంది. భారతదేశానికి స్వతంత్రం రాకముందు దళితులు ఏ విధంగా ఉన్నారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో దళితులు ఈరోజు ఎలా ఉన్నారు ఎస్సీల వర్గీకరణ అనేది జాతీయ సమస్య మరియు ఇది తేనె తొట్టి లాంటిది రాజ్యాంగం సవరణలో జరగకుండా వర్గీకరణ సాధ్యం కాదని అగ్రవర్ణ పార్టీలకు ఎమ్మార్పీఎస్ నాయకులకు తెలుసు 341.16 (4) లను సవరించాలంటే పార్లమెంటు ఉభయ సభలలో ప్రత్యేక తీర్మానం చేసిన తరువాత ఆ బిల్లులను దేశంలోని సగం రాష్ట్రాలు ఉ భయ శాసనసభ్యులు ఆమోదిస్తేనే ఆ బిల్లులు పార్లమెంట్లో పాస్ అవుతుంది ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఇది సాధ్యపడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ జానీ, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య, మాల



మహానాడు నాయకులు తిరుమలగిరి మున్సిపాలిటీ గౌరవ సలహాదారులు మద్దెల (చిన్ని) ప్రభుదాస్ జాన్ నరసయ్య , గంట సాల్మన్, సుధాకర్ దాసరి ప్రకాష్, జీవరత్నం రమేష్, మహిళ తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అల్లే పుష్ప, రేణుక ,దయామని తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## 55 ఏళ్ల వయసులోనూ సింగిల్‌గానే..

80'%ం%లో దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక చిత్రాల్లో నటించింది. స్టార్ హీరోస్ సరసన ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, కమల్ హాసన్, బాలకృష్ణ వంటి అగ్ర కథానాయకులతో స్క్రీన్ షేర్ చేసుకుని..ఇప్పుడు ఇండస్ట్రీలో సహాయ నటిగా రాణిస్తుంది.అప్పట్లో ఆమె అందానికి ఫిదా కానీ ప్రేక్షకుడు ఉండడు. అంతే కాదు ఆమె అభినయం ఓ అద్భుతమనే చెప్పాలి ఆమె తెర పై నటిస్తుంటే అలా చూస్తూ ఉండిపోతాం.. స్టార్ హీరోయిన్ గా ఎంతో మంది హృదయాలను దోచుకుంది ఆమె.. పెద్ద పెద్ద హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూసేవారు.. 55 ఏళు వచ్చినా కూడా.. ఇప్పటికీ పెళ్లి చేసుకోకుండా సింగిల్ గా జీవితాన్ని కొనసాగిస్తున్న ఆ సీనియర్ హీరోయిన్ ఎవరో తెలుసా.?పై ఫొటోలో ఉన్న కోల కళ్ళ కోమలి ఎవరో కాదు అలనాటి అందాల తార శోభన. అప్పట్లో ఎంతో మంది నటీమణులు స్టార్ హీరోలకు పోటీగా నటించి పేరు తెచ్చుకున్నారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో ఎన్నో చిత్రాల్లో నటించింది. అప్పట్లో అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. కొన్నాళ్లుగా సినిమాలకు దూరంగా ఉంటూ సొంతంగా క్లాసికల్ డ్యాన్స్ నేర్పిస్తుంది.ప్రస్తుతం శోభన వయసు 54 సంవత్సరాలు. కానీ ఇప్పటికీ ఆమె ప్రేమ, పెళ్లికి దూరంగానే ఉంది. శోభన.. మార్చి 21, 1970న కేరళలోని తిరువనంతపురంలో జన్మించారు. 1980లో శ్రీకాంత్, కెఆర్ విజయ నటించిన మంగళ నాయకి చిత్రంతో బాలనటిగా సినీరంగ ప్రవేశం చేశారు. మలయాళ చలనచిత్ర ప్రపంచం ద్వారా హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఆమె. ఆ తర్వాత రజినీకాంత్, కమల్ హాసన్, సత్యరాజ్, చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. తెలుగులో అనేక సినిమాల్లో నటించిన శోభనకు ఇప్పటికీ ప్రత్యేకంగా అభిమానులు ఉన్నారు. తెలుగు, కన్నడ, హిందీ వంటి 200 కి పైగా చిత్రాలలో నటించారు శోభన. ప్రస్తుతం క్లాసికల్ డ్యాన్స్ స్కూల్ రన్ చేస్తున్నారు శోభన. ప్రస్తుతం ఆమె చిన్ననాటి వీడియో, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.





## బంగాళదుంపలు తింటున్నారా..? ఎక్కువగా తింటే ఏమవుతుందో తెలుసా..?



బంగాళదుంపలతో చేసిన వంటకాలు చాలా మందికి ఇష్టం. ఇవి రుచికరంగా ఉండటంతో పాటు శరీరానికి శక్తిని అందిస్తాయి. అయితే బంగాళదుంపలను ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. మితిమీరిన ఆహారపు అలవాట్ల వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకొని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఇప్పుడు బంగాళదుంపలను అధికంగా తినడం వల్ల ఏం జరుగుతుందో తెలుసుకుందాం.బంగాళదుంపల్లో అధికంగా కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో గ్లూకోజ్‌గా మారి శక్తిని అందిస్తాయి. అయితే అధిక మోతాదులో బంగాళదుంపలు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు లేదా ప్రీ-డయాబెటిక్ పరిస్థితుల్లో ఉన్నవారు బంగాళదుంపలను నియంత్రిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం అవసరం.బంగాళదుంపలలో ఎక్కువ శాతం కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు ఉంటాయి. ఇవి అధికంగా తీసుకుంటే శరీరంలో కొవ్వుగా నిల్వ అవుతూ బరువు పెరిగే అవకాశాన్ని పెంచుతుంది. బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు ఎక్కువగా బంగాళదుంపలను తీసుకోవడం మంచిది కాదు. దీన్ని తక్కువ పరిమాణంలో మాత్రమే తీసుకుంటే మంచిది.బంగాళదుంపలో పిండి పదార్థం అధికంగా ఉండటం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అధికంగా తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు రావచ్చు. ముఖ్యంగా జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉన్నవారు బంగాళదుంపలను తక్కువగా తీసుకోవడం ఉత్తమం. గ్యాస్ సమస్య ఉన్నవారు వీటిని పూర్తిగా మానేయడం మంచిది.బంగాళదుంపలను అధికంగా తినడం వల్ల రక్తపోటు స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. బంగాళదుంపలలో సోడియం స్థాయిలు తక్కువగా ఉన్నప్పటికీ, వీటిని ఎక్కువగా ప్రాసెస్డ్ ఫుడ్ లేదా వేయించిన రూపంలో తీసుకుంటే రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారు బంగాళదుంపల వినియోగాన్ని నియంత్రించుకోవడం అవసరం.బంగాళదుంపలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కొన్ని సందర్భాల్లో హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా శరీరంలోని ఇన్సులిన్ ఉత్పత్తి పెరిగి కొందరికి ఇన్సులిన్ రెసిస్టెన్స్ సమస్య తలెత్తే అవకాశం ఉంటుంది. ఇది ప్రీ-డయాబెటిక్ స్థితికి దారితీస్తుంది. బంగాళదుంపలు శరీరానికి శక్తిని అందించే మంచి ఆహార పదార్థమే. అయితే వాటిని అధికంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు రావచ్చు. మధుమేహం, అధిక బరువు, జీర్ణకోశ సమస్యలు, రక్తపోటు వంటి సమస్యలతో బాధపడుతున్నవారు వీటిని నియంత్రిత పరిమాణంలో మాత్రమే తీసుకోవడం మంచిది. ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం సమతుల్యమైన ఆహారాన్ని ఎంచుకోవడం ఎంతో అవసరం.

## ఆకర్షిస్తున్న హోండా షైన్ 2025 వేరియంట్..



హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా లిమిటెడ్ 2025 హోండా షైన్ 100 బైక్‌ను రూ.68,767 (ఎక్స్- షోరూమ్) ధరతో భారతదేశంలో విడుదల చేసింది, ఈ బైక్ డిజైన్‌తో మెకానికల్ అప్‌డేట్స్‌తో కంపెనీ లాంచ్ చేసింది. కొత్త హోండా షైన్-100 పాత మోడల్ కంటే రూ.1,867 ధర ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా 2025 హోండా షైన్ 100 కొత్త కలర్ ఆప్షన్లు, కొత్త బాడీ గ్రాఫిక్స్, అప్ గ్రేడ్ చేసిన ఇంజిన్‌తో పాటు ఇతర అప్‌డేట్స్‌తో ఆకట్టుకుంటుంది. డిజైన్ విషయానికి వస్తే 2025 హోండా షైన్-100 కొత్త బ్లాక్ విత్ ఆరెంజ్ కలర్ స్కీమ్‌తో పాటు బ్లాక్ విత్ గోల్డ్ కలర్ స్కీమ్‌లో ఆకర్షిస్తుంది. అలాగే బ్లాక్ విత్ రెడ్, బ్లాక్ విత్ బ్లూ, బ్లాక్ విత్ గ్రే, బ్లాక్ విత్ గ్రీన్ వంటి కలర్ ఆప్షన్స్‌లో కొనుగోలుదారులకు ఈ బైక్ అందుబాటులో ఉంది. హోండా షైన్-100 కలర్స్ విషయంలో అప్‌డేట్ అయినప్పటికీ ప్రాథమిక సీల్ అవుట్ మారలేదు. అయితే హోండా కొన్ని చిన్న మార్పులతో డిజైన్‌ను మాత్రం అప్‌డేట్‌చేసింది. కొత్త హోండా షైన్-100 హెడ్ల్యాంప్ కౌల్, ఫ్యూయల్ ట్యాంక్, సైడ్ ఫెయిరింగ్ కోసం కొత్త గ్రాఫిక్స్‌ను జోడించింది. అప్‌డేటెడ్ షైన్-100 లో హోండా వింగ్ లోగో లేదు. అయితే సైడ్ ఫెయిరింగ్ మాత్రం గత మోడల్స్‌లో ఉన్న ' షైన్' బ్యాడ్జ్ స్థానంలో 'షైన్-100' బ్యాడ్జ్‌తో వస్తుంది. ఈ బైక్ అల్యూమినియం గ్రాబ్ రైల్, సింగిల్-పీస్ సీటుతో వస్తుంది. 2025 హోండా షైన్-100 అదే 98.98 సీసీ సింగిల్-సిలిండర్, ఎయిర్-కూల్డ్, ఫ్యూయల్-ఇంజెక్ట్ చేసిన ఇంజిన్ నుంచి శక్తిని పొందుతుంది. హోండా షైన్-100 2025 వేరియంట్‌లో బైక్ ఇంజిన్ ఓబీడీ-2సమ్మతితో వస్తుంది. అలాగే ఫోర్ స్పీడ్ గేర్ బాక్స్‌తో వచ్చే ఇంజిన్ 7,500 ఆర్‌పీఎం వద్ద 7.28 బీహెచ్‌పీ గరిష్ట శక్తిని, 5,000 ఆర్‌పీఎం వద్ద 8.04 ఎన్‌ఎం గరిష్ట టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అలాగే 2025 హోండా షైన్-100 కాంబి బ్రేకింగ్ సిస్టమ్‌తో వస్తుంది. సస్పెన్షన్ డ్యూటీ కోసం షైన్-100 టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులతో ట్విన్ రియర్ షాక్ అబ్జార్బర్లతో ఆకట్టుకుంటుంది.



## డబ్ల్యూటీసీ పాయింట్లలో కీలక మార్పులు.. భారత్, ఇంగ్లండ్ సిరీస్‌తో కొత్త విధానం..

ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (%ఔజ%)లో ఇప్పటివరకు రెండు సీజన్లు పూర్తయ్యాయి. అయితే, రెండవ, మూడవ సీజన్ల ఫైనల్స్ ఇంకా జరగలేదు. కానీ, ఈసారి టైటిల్ మ్యాచ్ ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య జరగనుంది. జూన్‌లో ఫైనల్ జరుగుతుంది. ఇది జూన్ 11 నుంచి లార్డ్స్‌లో జరుగుతుంది. ఇదిలా ఉండగా, ఈ ఏడాది జూన్ నుంచి ప్రారంభం కానున్న %ఔజ% మూడవ దశకు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) సన్నాహాలు ప్రారంభించింది.ఈ మేరకు ఐసీసీ కొత్త వ్యవస్థను పరిశీలిస్తోంది. దీనిలో జట్లకు బోనస్ పాయింట్లు ఇచ్చే అవకాశం ఉంది. దీనివల్ల పాయింట్ల పట్టికలో దిగువన ఉన్న జట్లకు తిరిగి పుంజుకోవడానికి మంచి అవకాశం లభిస్తుంది.

ఔజ% మూడవ దశ జూన్‌లో ప్రారంభం..%ఔజ% మూడవ దశ జూన్‌లో ప్రారంభమవుతుంది. దీనికి ముందు, ఏప్రిల్‌లో ఐసీసీ ముఖ్యమైన సమావేశం ప్రతిపాదించనుంది. దీనిలో బోనస్ పాయింట్లను చర్చించవచ్చు. నివేదికల ప్రకారం, సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరితే, ఈ కొత్త నియమాన్ని భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగే ఐదు టెస్ట్‌ల సిరీస్‌తో అమలు చేయవచ్చు అని అంటున్నారు.ప్రస్తుత నిబంధనల ప్రకారం, టెస్ట్ మ్యాచ్ గెలిచిన జట్టుకు 12 పాయింట్లు లభిస్తాయి. టై అయితే, రెండు జట్లకు చెరో 6 పాయింట్లు, డ్రా అయితే చెరో 4 పాయింట్లు లభిస్తాయి. అయితే, ఒక కొత్త నివేదిక ప్రకారం, ఒక జట్టు పెద్ద తేడాతో లేదా ఇన్నింగ్స్ తేడాతో గెలిస్తే, దానికి అదనపు బోనస్ పాయింట్లు ఇవ్వనున్నారంట.ఈ విధానం అమలు చేయబడితే, జట్లు గెలుపు వ్యూహాన్ని రూపొందించడమే కాకుండా పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి పెద్ద తేడాతో గెలవడానికి కూడా ప్రయత్నించాల్సి ఉంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..

NH paper 22-03-25 (4).pmd 8 3/22/2025, 5:20 AM